

పెద్ద మేడలు, కోటలు ఉన్నాయి. అక్కడ తెలుగు రాజులు పాలించారు. కృష్ణానది ఒడ్డున ఉన్న అమరావతి, ధరణికోట, నాగార్జునకొండ అనేచోట్ల పూర్వం పెద్ద పాఠశాలలు ఉండేవి. అక్కడికి అన్నిదేశాలనుంచి చదువుకోటానికి విద్యార్థులు వచ్చేవారు. నైజాములో అజంతాలో పెద్ద గుహలు ఉన్నాయి. ఆ గుహల్లో గోడలమీద ఇప్పటికీ మాసిపోని చక్కని రంగుల బొమ్మలు ఉన్నాయి. ఆ బొమ్మలలో కొన్ని మనవాళ్లు వ్రాసినవే. ఒకపెద్ద కొండలో గుళ్లు, గుహలూ చెక్కేవారు. చూడటానికి ఎంతో బాగుంటాయి! మీరు పెద్దవాళ్లు అయితే తప్పక చూడాలి. మీ బడిపిల్లలతోనో, మీ నాన్న, అమ్మతోనోవెళ్లి చూద్దురుగాని లెండి.



రుద్రమదేవి యుద్ధానికి వెళ్లుట

ఒరంగల్లులో రుద్రమదేవి అనే తెనుగురాణి ఉండేది. బాగా చదువుకొన్నది, యుద్ధంచేసి శత్రువులను ఓడించింది. ఇంకా నాగార్జునాచార్యుడు అనే పండితుడు ఉండేవాడు. ఆయన 120 సంవత్సరాలు బ్రతికాడు. గొప్ప వైద్యుడు. కళ్లజబ్బులు నయం చేసేవాడు. 1800 సంవత్సరాల క్రిందట ఆయన ఉండేవాడు. గొప్ప బౌద్ధమత గురువు. ఆయనపేరుతో గుంటూరు మండలంలో నాగార్జునకొండ ఉన్నది. ఎన్నిదేశాలనుంచో ఆయనదగ్గరకు చదువుకోటానికి వచ్చేవారు. ఆస్పత్రులు, ఇళ్లు ఇంకా ఉన్నాయి.


వివిధరాష్ట్రములలో
ఆంధ్రుల సంఖ్య
జమ్ము కాశ్మీర్ 6
పంజాబు 124
ఢిల్లీ 126
బెలూచిస్థాన్ 42
రాజపుటానా ఏజన్సీస్ 107
సంయుక్తరాష్ట్రములు 8,106,467
గ్వాలియర్ 70
బీహార్ 22,107
అస్సాము 30 776
స్టేట్లు 10
బెంగాల్ 31,206
స్టేట్లు 1919
బర్మా 160,640
రంగూన్
బరోడా 302
మధ్యపరగణాలు 130,393
స్టేట్లు 12037
బీరారు
స్టేట్లు 1405
హైదరాబాద్ 6 972 534
మైసూర్ 1,030 926
రాజధాని 17 738,024
అండమాను 435
బంగాళాఖాతం

